

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
జిల్లా వార్తలు 3
సోమవారం 27 జనవరి 2025





జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా







అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- దేశ ప్రగతికి పాటుపడిన మహనీయులే మనకు స్ఫూర్తిదాయకం
- దేశభక్తి స్ఫూర్తితో ప్రజా సేవకు, రాష్ట్ర ప్రగతికి కృషి చేద్దాం
- కలెక్టర్ రంజిత్‌బాషా
- జిల్లా కేంద్రంలో ఘనంగా 76వ భారత గణతంత్ర వేడుకలు



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

కర్నూలు కల్చరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పథంలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని కలెక్టర్ రంజిత్‌బాషా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో 76వ భారత గణతంత్ర వేడుకలు ఆదివారం కన్నుల పండువగా సాగాయి. నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పి. రంజిత్‌బాషా, జేసీ బి. నవ్య, ఇన్‌ఛార్జి ఎస్పీ హుసేన్‌పీరా, ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి, ఆదోని సబ్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు కలెక్టర్ పి. రంజిత్‌బాషా పరేడ్ గ్రౌండ్‌కు చేరుకొని జాతీయ పతాకాన్ని ఎగురువేసి పతాక వందనం చేశారు. అనంతరం ఓపెన్‌టాప్ జీపులోకి మైదానంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రగతికి పాటుపడిన మహనీయులే ఈ గణతంత్ర దినోత్సవ వేళ మనకు స్ఫూర్తిదాయకమని, వారి మార్గంలో, దేశభక్తి స్ఫూర్తితో ప్రజాసేవకు, రాష్ట్ర ప్రగతికి కృషి చేద్దామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి గురించి కలెక్టర్ వివరించారు.

చిన్నారుల నృత్య ప్రదర్శనలు

వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలపై చేసిన నృత్యాలు వేటికవే ప్రత్యేకంగా సాగాయి. జాతీయతా భావనలు, దేశీయ సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం, వసుదైక కుటుంబం, దేశభక్తుల త్యాగనిరతి తదితర అంశాలను జోడిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను అలరించాయి. దేశభక్తిని ప్రబోధించే నృత్య ప్రదర్శనలో వందకు పైగా విద్యార్థులు అలనాటి బ్రిటీష వారి దాష్టాకాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఝాన్సీ లక్ష్మీబాయి సాహసోపేత సన్నివేశాలు ఆకట్టుకున్నారు. త్వైకాండో క్రీడాకరులు ప్రదర్శించిన యుద్ధ క్రీడా విన్యాసాలు ప్రత్యేకంగా నిలిచాయి. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేసిన పాఠశాలల విద్యార్థులను, నిర్వాహకులను కలెక్టర్, జేసీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు

కర్నూలు న్యూసిటీ: గణతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకట ప్రదర్శనలు పోలీసు కవాతు మైదానంలో ఆకట్టుకున్నాయి. సర్వశిక్షణ అభియాన్ శాఖ రథం ప్రథమ బహుమతికి ఎంపిక కాగా, రెవెన్యూ, వ్యవసాయశాఖల శకటాలకి ద్వితీయ బహుమతి, డ్వామా, వైద్య ఆరోగ్య శాఖలకు తృతీయ బహుమతి లభించింది. డీఆర్‌డీఏ, ఐకేపీ శాఖ ఆసరా, చేయూత, పించన్ కానుక తదితర అంశాలతో, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అర్బన్‌హెల్త్ కేర్ సెంటర్‌లో చికిత్సపై అనే శకటానికి, డ్వామా శాఖ జలకళ శకటం, సివిల్ సప్లయీస్ శాఖ ఇంటివద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ శకటం, పోలీసు శాఖ రేస్ వెహికల్ కమ్యూనికేషన్ శకటం, మొబైల్ కమాండెంట్ పోస్ట్ పాల్కాన్ శకటం, జిల్లా అగ్నిమాపక శకటాలు ఆకట్టుకున్నాయి. గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లు సందర్శకులను ఆకర్షించాయి. ఇందులో వ్యవసాయ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ స్టాల్, ఏపీఎంఐపీ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల స్టాళ్లు, సమాచార శాఖ, చేనేత జౌళి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రెడ్‌క్రాస్, డీఆర్‌డీఏ-వైకేపీ, నీటి యాజమాన్య సంస్థ, విద్యాశాఖ, సివిల్ సప్లయీస్, సమాచార శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి.



విద్యార్థినుల విన్యాసాలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్



విద్యార్థుల కరాటే విన్యాసం



పోస్ట్‌మ్యాన్‌గా..



సైనికులుగా..



అలరిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు









ఆకట్టుకుంటున్న శకటాలు

పోలీసుల మార్చ్‌ఫాస్ట్

హామీలు నెరవేర్చాలి

- వామపక్ష రైతు, కార్మిక, ప్రజా సంఘాల డిమాండ్
- కర్నూలులో ట్రాక్టర్, బైకు ర్యాలీ



ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కర్నూలు న్యూసిటీ / అగ్రికల్చర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు రైతు కిసాన్ మోర్చా సంయుక్త సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు ఆదివారం కర్నూలు నగరంలోని అంబేడ్కర్ భవన్ నుంచి రైతులు ట్రాక్టర్లతో, కార్మిక సంఘాలు ఆటోలు, స్కూటర్లతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు రైతు సంఘాల నాయకులు ఎ.కృష్ణ, శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. రైతు ప్రయోజనాలను పక్కన పెట్టి కార్పొరేట్ శక్తుల కోసం ప్రధాని మోదీ పని చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే విధానాలను మానుకోవాలన్నారు. దేశంలో 50 శాతంపైనే వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కోసం మోదీ ప్రభుత్వం ఎలాంటి చట్టాలు తీసుకురాలేదని అన్నారు. గ్రామాల్లో 200 రోజులు పనులు కల్పించి రరోజుకు రూ.600 వేతనం ఇచ్చేలా రాబోయే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.గురుశేఖర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేను సైతం...

- సమస్యలపై సమరానికి సరైన వారధి
- ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో రేపు బృహత్తర కార్యక్రమం





సమస్యలను పరిష్కరించడంలో ప్రజా గొంతుకగా నిలిచి... అక్షర రూపంలో గళమెత్తి దమ్మున్న పత్రికగా ప్రజాభిమానం చూరగొంటున్న ఆంధ్రజ్యోతి మరో అడుగు ముందుకేసింది. ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులను నేరుగా ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రజా వారధిని ఏర్పాటు చేసింది. సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజలకు అండగా ఆంధ్రజ్యోతి 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా' అనే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మీ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి మీరే తీసుకెళ్లడానికి వీలుగా కార్యక్రమం చేపట్టింది. ఎన్నో ఏళ్లుగా వెంటాడుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి వంటి సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఆంధ్రజ్యోతి కల్పిస్తోంది. అందులో భాగంగానే ఈ నెల 28వ తేదీన కల్లూరు మండలం 29వ వార్డు పరిధిలో కార్యక్రమం జరగనుంది. వార్డు పరిధిలోని శారద స్కూల్‌లో సమస్యల పరిష్కార వారధి జరగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా హాజరై తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఉదయం 8 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొంటారు.

కోర్టుల్లో గణతంత్ర దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి కబర్ది

కర్నూలు లీగల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టుల్లో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు ఆయన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు పాండురంగారెడ్డి, భూపాల్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి
ఏపీటీఎఫ్‌సీసీ వ్యవస్థాపక చైర్మన్ టీజీ వెంకటేశ్ 4
వేరుశనగ ధర పతనం 5

అవార్డుల ప్రదానం


ప్రశంసా పత్రం అందుకుంటున్న డీపీఆర్వో జయమ్మ

ఉమ్మడి జిల్లాలో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉత్తమ అవార్డులు ప్రదానం చేశారు. కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల్లో ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఉన్నతాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న అడిషనల్ ఎస్పీ చంద్రబాబు

కర్నూలు జిల్లా...


ఎస్.రవీంద్రబాబు కమిషనర్; కిలాడి సందీప్ ఆర్డీవో; మౌర్య భరద్వాజ్ సబ్ కలెక్టర్; వెంకటేశ్వర్లు ఎస్ఎస్‌పీ; చంద్రశేఖర్‌రెడ్డి ఎస్ఐ; ఓంకార్ యాదవ్ ఎంఈఓ; శ్యామ్యూల్‌పాల్ డీఈఓ; నాగసుధ సివిల్ సప్లైస్ అధికారి;
భాస్కర్ డీపీవో; వి.రామచంద్రారెడ్డి ఎస్ఈ పీఆర్; కె.వెంకటేశ్వర్లు జీజీహెచ్; విజయశ్రీ ఏవో; ప్రీతమ్ సీసీ; శాలిభాష సీసీ; మోహన్ ఫొటోగ్రాఫర్; వెంకటరాజు సీసీ;
చంద్రమౌళి సీసీ; లక్ష్మన నాయక్ అటెండర్; సుధాకర్‌రావు అటెండర్; దేవకాంత్ ఫొటోగ్రాఫర్; ఇప్తికర్ అహ్మద్ ఫొటోగ్రాఫర్; ఆంజనేయులు తహసీల్దార్; రుద్రప్ప జూ.అసిస్టెంట్; బాబుప్రసాద్ డీఎస్పీ;
వెంకటరామయ్య డీఎస్పీ; శ్రీరామ్ సీఐ; నూర్జహాన్ డీఎల్‌పీవో; నగేష్ ఈవోఆర్డీ; రామాంజనేరెడ్డి ఎస్‌వో; శోభారాణి ఎంపీడీవో; నాగేశ్వరరెడ్డి ఎంపీడీవో; రామచంద్రమూర్తి సీ.అసిస్టెంట్

నంద్యాల జిల్లా...


శ్రీనివాస్ డోన్ డీఎస్పీ; రామాంజినాయక్ ఆత్మకూరు డీఎస్పీ; మోహన్‌రెడ్డి స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్; సుధాకర్‌రెడ్డి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్; కృష్ణయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్; సురేష్ కుమార్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్; రాము ఆత్మకూరు ఎస్ఐ; నగీన, ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ;
సుబ్బారెడ్డి ఏఎస్ఐ; మమత డోన్ ఎస్ఐ; దస్తగిరి కానిస్టేబుల్; గురుప్రసాద్ కానిస్టేబుల్; బాషా ఏఎస్ఐ; సురేష్ ఎస్ఐ; శివకుమారి కానిస్టేబుల్; జగన్‌మోహన్ బండిఆత్మకూరు ఎస్ఐ;
కళ్యాణి జూ.అ.; షరీఫ్ డీఆర్‌డీఓ; పెంచలయ్య సీఎల్‌టీసీ; సరోజ మెప్మా; కల్పన జూ.అ.; శ్రీనివాసులు డీఈఈ; రవీంద్రారెడ్డి డీఈఈ; ఎస్‌సీఈ మద్దన్న ఈఈ;
శేషయ్య డీఈఈ; హనుమంతరెడ్డి ఏఈ; హరిబాబు ఆర్‌డబ్ల్యూఎస్; రెహనాబేగమ్ ఎక్సైజ్ ఎస్ఐ; శ్రీకాంత్ ఐఅండ్‌పీఆర్; వీరభద్రుడు ఐఅండ్‌పీఆర్; ఎరుకల రాజు ఎన్‌జీఓ; అవినాష్ శెట్టి క్రీడలు

సనాతన ధర్మమే భారతీయుల మనోధైర్యం


పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

నంద్యాల కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మమే భారతీయుల మనోధైర్యమని యడవల్లి కార్తికేయశర్మ అన్నారు. నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయంలో ఐదు రోజులపాటు మహా సుదర్శన యాగం భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకదారి మధుసూదన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 21 హోమాలు 300 మంది దంపతుల చేత ఈ మహాయజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో అర్చకులు పూర్ణాహుతి నిర్వహించారు. ఆదివారం ముగింపు కార్యక్రమానికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవరశెట్టి శ్రీనివాస్, పార్థసారధి క్రిష్ణ, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ ఎస్ఈకి ఉత్తమ అవార్డు


బెస్ట్ అవార్డు అందుకుంటున్న ఎస్ఈ

కల్లూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఆదివారం తిరుపతి కార్పొరేట్ ఆఫీసులో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు అవార్డు ప్రదానం చేశారు. ఈమేరకు విద్యుత్‌శాఖ కర్నూలు సర్కిల్ అన్ని పారామీటర్లలో లక్ష్యాలను సాధించి అత్యున్నత స్థానంలో నిలవడంతో ఈ పురస్కారం దక్కింది. 2023, 24 సంవత్సరంలో వరుసగా కర్నూలు సర్కిల్ ఈ అవార్డును అందుకోవడం పట్ల ఎస్ఈ ఎం.ఉమాపతి సంతోషం వ్యక్తం చేశారు. మరింత ఉత్సాహంతో సంస్థకు, కర్నూలు సర్కిల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

శ్రీశైలంలో స్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవ

శ్రీశైలం(ఆత్మకూరు), జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రంలో మూలా నక్షత్రం, ఆదివారాన్ని పురస్కరించుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు పల్లకిసేవ నిర్వహించారు. కాగా ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూలా నక్షత్రం సందర్భంగా దేవస్థానం తరపున ఈ సేవను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకులు సేవా సంకల్పాన్ని పఠించారు. ఆతర్వాత మహాగణపతి పూజ అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకి ఆశీనులను చేసి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లాలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి

- ఏపీటీఎఫ్‌సీసీ వ్యవస్థాపక చైర్మన్ టీజీ వెంకటేశ్

కర్నూలు, రాజ్‌విహార్ సర్కిల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో చిత్ర పరిశ్రమకు అనువైన భూములు, వనరులు, అద్భుతమైన కట్టడాలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడి సదుపాయాలు, పరిస్థితులను సద్వినియోగం చేసుకుని చిత్ర పరిశ్రమ ఇక్కడ షూటింగ్‌లు చేసుకోవడానికి ఆహ్వానిస్తున్నట్లు ఏపీ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఏపీటీఎఫ్‌సీసీ) వ్యవస్థాపక చైర్మన్ టీజీ వెంకటేశ్ తెలిపారు. కర్నూలు నగరంలోని పరిణయ వేడుక భవనంలో ఆదివారం సంస్థ తొలి సమావేశం ఏర్పాటు చేశారు. టీజీ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం మద్రాసులో చిత్రపరిశ్రమ అభివృద్ధి చెందటానికి రాయలసీమ వాసులైన నాగిరెడ్డి, చక్రపాణి వంటి ప్రముఖుల కృషి ఎంతో ఉందన్నారు. మద్రాసు నుంచి హైదరాబాద్‌కు చిత్ర పరిశ్రమ తరలింపులో ప్రముఖ నటులు ఎన్టీఆర్, ఏఎన్నార్‌ల సహకారం మరువలేనిది అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విభజన తరువాత చిత్రపరిశ్రమ హైదరాబాద్‌కు పరిమితం కావటంతో ఏపీకీ చిత్ర పరిశ్రమ అవశ్యకత కోసం గళం విప్పేందుకు ఏపీటీఎఫ్‌సీసీ లాంటి వేదిక ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. కర్నూలు చిత్ర షూటింగ్ వల్ల ఇక్కడి కళాకారుల పోషణతో పాటు స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సంస్థను మరింత బలోపేతం చేస్తామని, పలు రంగాలకు చెందిన ప్రముఖుల సహకారంతో సంస్థ విశ్వసనీయత దెబ్బతినకుండా మార్పు, చేర్పులతో పునర్నిర్మాణం చేస్తామన్నారు. ఏపీఎఫ్‌సీసీ మాజీ అధ్యక్షుడు, ఏపీఎఫ్‌టీసీసీ వ్యవస్థాపక సలహాదారు బీవీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఈ సంస్థ ఏర్పాటుకు టీజీ వెంకటేశ్ ఎంతో చొరవ చూపారని, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలతో పాటు పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాలు సినిమా చిత్రీకరణకు ఎంతో అనువుగా ఉంటాయని చెప్పారు. ఏపీ తెలంగాణతో పాటు కర్ణాటక వాసులకు కర్నూలు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. విజయవాడకు మించిన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయని, ఏపీటీఎఫ్‌సీసీ వల్ల సినీ రంగం వృద్ధి చెందుతోందని, దర్శకులు, నిర్మాతలు, నటులు ఇక్కడ


మాట్లాడుతున్న ఏపీటీఎఫ్‌సీసీ వ్యవస్థాపక చైర్మన్ టీజీ వెంకటేశ్

నుంచి తయారు అవుతారని బీవీ రెడ్డి అన్నారు. దీని వల్ల స్థానికంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విద్యావేత్త కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సినిమా ప్రభావం ప్రజలపై ఎంతో ఉంటుందన్నారు. సీమ ప్రాంతానికి చెందిన ఎందరో మహానుభావులు గొప్ప సినిమాలు తీశారని, టీజీ వెంకటేశ్ సహకారం ఉంటే ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు సైతం సులువులగా సాధించవచ్చునని తెలిపారు. ప్రముఖ బిల్డర్ కేజే రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సినిమా షూటింగ్ చాలా మందికి సెంటిమెంట్‌గా ఉందని, దర్శక, నిర్మాతలు నటులు ఈ ప్రాంతాన్ని సందర్శించాలని కోరారు. కర్నూలు అనేది గేట్‌వే ఆఫ్ సౌత్ అని, ఇక్కడ సినిమాలు తీస్తే స్థానికంగా ఉంటే పారిశ్రామికవేత్తలు, పెద్దలు సహకరిస్తానరని తెలిపారు. ఏపీటీఎఫ్‌సీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దర్శకుడు, ప్రొడ్యూసర్ కరణ్, పత్తి ఓబులయ్య, మహ్మద్‌మియా, కస్తూరి చంద్రశేఖర్, దాశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల క్షేత్రాభివృద్ధికి మరిన్ని ప్రతిపాదనలు

- గణతంత్ర వేడుకల్లో వెల్లడించిన ఈవో

శ్రీశైలం(ఆత్మకూరు), జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రాభివృద్ధికి మరిన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం స్థానిక దేవస్థానం పరిధిలోని పరిపాలన కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈవో శ్రీనివాసరావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాదిలో శ్రీశైల క్షేత్రానికి దేవస్థానం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టడంతో భక్తులకు సదుపాయాలను మెరుగుపర్చినట్లు చెప్పారు. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో భాగంగా రూ.35 కోట్లతో ఏడు మెగావాట్ సోలార్ ప్లాంట్‌ను నిర్మించాలని దేవస్థానం భావిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల ప్రతిరోజూ 31వేల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. దీని వల్ల ఏడాదికి రూ.7 కోట్ల మేర విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందన్నారు. అదే క్రమంలో మల్లమ్మ కన్నీరు, హటకేశ్వరం, ఫిల్టర్‌బెడ్ తదితర చోట్ల రూ.6.2 కోట్లతో తాగునీటి ట్యాంకులు, అమ్మవారి ఆలయంలోని ఉత్తర సాలుమండపాలను రూ.99 లక్షలతో పునర్నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. పంచమఠాల చుట్టూ రూ.86 లక్షలతో కంచె నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఆలయ ప్రాంగణంలో రూ.70 లక్షల వ్యయంతో అలంకార మండపాన్ని నూతనంగా నిర్మించడంతోపాటు రూ.60 లక్షల వ్యయంతో ఆగమ పాఠశాల అభివృద్ధికి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే గణేశ సదనం ఎదురుగా మినీ కళ్యాణకట్టను నిర్మిస్తున్నామని వెల్లడించారు. స్వర్ణరథాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా రథం షెడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే దోర్నాలలోని దేవస్థాన సత్రంలో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. ఇవేకాక శ్రీశైలాన్ని మరింత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కాగా ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.


శ్రీశైలంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో శ్రీనివాసరావు

ఘనంగా వాసవీమాత పుష్ప యాగ మహోత్సవం


వాసవీమాతకు పుష్పయాగ మహోత్సవం

నంద్యాల కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మెయున్‌బజార్‌లో వెలసిన వాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారికి ఘనంగా మహా పుష్ప యాగ మహోత్సవం నిర్వహించారు. ఆదివారం వాసవీ దీక్షామండలి అధ్యక్షులు యినుగూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అర్చకులు భక్తిశ్రద్ధలతో అభిషేకార్చనలు జరిపారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తులకు వైభవంగా మహాపుష్పయాగం చేశారు. సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం, దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీమహిళామండలి సభ్యులు, వాసవీ మాత దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖకు రోలింగ్ షీల్డ్


కలెక్టర్ నుంచి రోలింగ్ షీల్డ్‌ను అందుకుంటున్న ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి రవికుమార్

నంద్యాల క్రైం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖకు ప్రతిష్టాత్మకమైన కలెక్టర్ రోలింగ్ షీల్డ్ పురస్కారం లభించింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ రాజకుమారి గనియా పురస్కారాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్‌కు అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ అమలులో విశేష కృషి చేసిన నంద్యాల జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ బృందానికి ఈ పురస్కారాన్ని కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అందించి అభినందించారు. మునుపెన్నడూ ఎక్సైజ్ శాఖకు ప్రతిష్టాత్మక ఈ పురస్కారం లభించలేదని, ఈ ఏడాది ప్రతిష్టాత్మకమైన కలెక్టర్ రోలింగ్ షీల్డ్ లభించడం ఆనందంగా ఉందని జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


శ్రీశైలంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(ఆత్మకూరు), జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా దక్షిణ మాడ వీధిలోని నిత్యాకళారాధన వేదికపై ఆదివారం హైదరాబాద్‌కు చెందిన శ్రీస్వప్న నృత్యాలయ వారిచే నిర్వహించిన సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. ఇందులో భాగంగా గణపతి ప్రార్థన, హరహర శంకర, నమఃశివాయతే, శివతాండవ స్తోత్రం, నాగేంద్రహారయ తదితర గీతాలకు, అష్టకాలాలకు శ్రీహర్షిత, గౌతమ్, రుద్రప్రియ, చిన్మయి, నిఖిల, గోవిందమ్మ, సాత్విక తదితరులు నృత్య ప్రదర్శనలు చేశారు. కాగా స్వామిఅమ్మవార్ల కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని, ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్య కళారాధనలో భాగంగా ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలం(ఆత్మకూరు), జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన నందిగం రంజిత్‌కుమార్ అనే భక్తుడు ఆదివారం రూ.1,01,100 విరాళం అందజేశారు. ఈ మేరకు సంబంధిత విరాళ సొమ్మును దేవస్థానం ఏఈవో స్వాములుకు అందజేశారు. అదేవిధంగా రాజమండ్రికి చెందిన సూర్యప్రకాశరావు అనే భక్తుడు ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1,00,116 విరాళం అందజేశారు.

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు




గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రజ్యోతి సిబ్బంది

కర్నూలు (కల్చరల్), జనవరి 26(ఆంధ్రజ్యోతి): నగర శివారులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణలో బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర వేడుకల ప్రత్యేకత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి గోరంట్ల కొండప్ప, యూనిట్ సర్క్యులేషన్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, యాడ్స్ మేనేజర్ గోపాల్, ఇతర విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి హైమావతికి ప్రశంసా పత్రం



కలెక్టర్ రంజిత్‌బాషా నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఇరిగేషన్ సీఈ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ సాయి హైమావతి

కర్నూలు, జనవరి 26(కర్నూలు): జలవనరుల శాఖ కర్నూలు ప్రాజెక్ట్ సీఈ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎం. సాయిహైమా వతి ఆదివారం కలెక్టర్ పి.రంజిత్‌బాషా చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్ఆర్‌బీసీ క్వాలిటీ కంట్రోల్ డివిజన్-1లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ 2022 డిసెంబరు 9న సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. సీఈ ఆఫీసులో విధులు నిర్వర్తి స్తున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈమె సేవలను గుర్తించి ఈసీ కబీర్‌బాషా సిఫారసు మేరకు ప్రశంసా పత్రం అందజేశారు.

బుట్టా ఫౌండేషన్‌కు...

● వలంటీర్లకు సన్మానం



బుట్టా ఫౌండేషన్ వలంటీర్లతో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకల సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు విశేష సేవలు అందిస్తున్న బుట్టా ఫౌండేషన్ వలంటీర్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఏడు జిల్లాల నుంచి వచ్చే రోగులకు వివరాలు తెలియజేయడం, వారిని అత్యవసర విభాగాలకు తీసుకుని వెళ్లడం, రోగులకు సహాయాకారిగా వలంటీర్లు పని చేస్తున్నారని ప్రశంసించారు. బుట్టా ఫౌండేషన్ వలంటీర్ల బృందం నాగజ్యోతి, రహిమాన్, ఇతర సభ్యులను సూపరింటెండెంట్ అభినందించారు. ఆసుపత్రి సేవల్లో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, బుట్టా ఫౌండేషన్ స్థాపకులు బుట్ట శివనీలకంఠం, బుట్ట రేణుక ఆశయాలకు అనుగుణంగా వలంటీర్లు పని చేస్తున్నారని అన్నారు.

● కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆసుపత్రిలో ఓపీ.333 వెల్‌నెస్ క్లీనిక్‌ను ప్రారంభించామని, త్వరలో పెయింగ్ బ్లాకు గదులు రోగులకు అందుబాటులో తెస్తామని సూపరింటెండెంట్ తెలిపారు. డాక్టర్ చక్రవర్తి (సర్జరీ), డాక్టర్ కుముద (గైనిక్), డాక్టర్ పుండరీకాంక్షయ్య (న్యూరోసర్జరీ) ఇతర సిబ్బంది, సూపరింటెండెంట్ ప్రశంసాపత్రాలను అందించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంవో డా.బీవీ రావు, ఆసుపత్రి ఏడీ రమేష్‌బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రీబాయి పాల్గొన్నారు.

కర్నూలు కల్చరల్ : గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ కలెక్టర్ రంజిత్ కుమార్ నుంచి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు.





కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న అనస్థీషియా టెక్నీషియన్ దినేష్

గీతాంజలి నర్సింగ్ కాలేజీలో గణతంత్ర వేడుకలు

కర్నూలు హాస్పిటల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ ఎస్టేట్‌లోని గీతాంజలి నర్సింగ్ కాలేజీలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వసంతకుమారి, అధ్యాపకులు సురేఖ, నిర్మల, సంధ్యారాణి పాల్గొన్నారు. అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పెరుగు విజయవర్ధన్ రెడ్డి

కర్నూలు కళాకారులకు అవకాశం కల్పిస్తాం



టీజీవీ కళాక్షేత్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పత్తి ఓబులయ్య, కళాకారులు

కర్నూలు కల్చరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా కళాకారులకు వేదికగా టీజీవీ కళాక్షేత్రాన్ని మారుస్తామని అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు. ఆదివారం రాత్రి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాక్షేత్రంలో సాయంత్రం నుంచి రాత్రి దాకా దేశభక్తి గీతాలకు నృత్య కార్యక్రమాలను నిర్వహించారు. కర్నూలు నాట్య గురువుల శిష్య బృందం దేశభక్తి గీతాలకు సాంస్కృతిక నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఇందులో రోహిత్ తేజ, నారాయణస్వామి, కరీముల్లా, సాయిప్రదీప్ శిష్యబృందం చిన్నారుల దేశభక్తి నృత్యాలను చేశారు. శివలీల, వాణి, సాయి చేసిన జయదేవుని అష్ట గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలనలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, కళాక్షేత్రం కార్యదర్శి మహ్మద్ మియా, ఉపాధ్యక్షులు రాజా రత్నం, కన్వీనర్లు ఈ.పాండురంగయ్య, చంద్రకంటి మద్దయ్య, గాండ్ల లక్ష్మన్న పాల్గొన్నారు.

వేరుశనగ ధర పతనం



- కనీస మద్దతుకు నోచుకోని రైతులు
- తూకాల్లో మోసం జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- కర్నూలు మార్కెట్ యార్డులో దుస్థితి

ఈ రైతు పేరు మారెన్న. క్రిష్ణగిరి మండలం. గ్రామంలో తనకున్న ఐదెకరాల పొలంలో దాదాపు రూ.లక్ష ఖర్చు పెట్టి వేరుశనగ సాగు చేశాడు. అయితే.. క్రిమికీటకాలు, తెగుళ్లు వ్యాపించి ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. కనీసం ఈ పంటకైనా మద్దతు ధర లభిస్తుందేమోనని ఆశతో శనివారం కర్నూలు మార్కెట్ యార్డుకు అమ్మకానికి తీసుకువచ్చారు. వ్యాపారులు సిండికేటుగా మారడంతో ఈ రైతు ఆశించిన ధర దక్కలేదు. రూ.4,802 మాత్రమే దక్కింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6,780 దక్కకపోవడంతో రైతు ఉసూరుమంటూ వెనుదిరిగి వెళ్లిపోయాడు.

కర్నూలు అగ్రికల్చర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేరుశనగ పంట సాగు చేసిన రైతులందరిదీ ఇదే పరిస్థితి. కర్నూలు మార్కెట్ యార్డులో శనివారం 654 క్వింటాళ్ల వేరుశనగ కాయలు అమ్మకానికి వస్తే గరిష్ఠంగా ఐదారు మంది రైతులకు మాత్రం గరిష్ఠ ధర 6,109, మధ్యస్థ ధర రూ.4,802, కనిష్ఠ ధర రూ.4,099 మాత్రమే దక్కింది. ఈ సంవత్సరం ఉమ్మడి కర్నూలు జిల్లాలో డోన్, పాణ్యం, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆలూరు ఆదోని నియోజకవర్గాల్లో దాదాపు లక్షన్నర హెక్టార్లలో వేరుశనగ సాగైంది. విత్తనం వేసే సమయంలో ప్రభుత్వం నుంచి క్వింటం వేరుశనగ విత్తనాలకు రూ.9,300 చెల్లించి కొన్నారు. ఇందులో 40 శాతం ప్రభుత్వం రాయితీగా అందించింది. తాము కొన్నప్పుడు వ్యాపారులు క్వింటానికి రూ.9,300 దండుకున్నారని, ధరను ప్రభుత్వమే చెల్లించిందని, మరి తాము అమ్మకానికి తెచ్చినప్పుడు కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6,780 అయినా వ్యాపారుల నుంచి అధికారులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని, ఇదే పరిస్థితి మిగిలిన పంటలు సాగు చేసిన రైతులందరూ మార్కెట్ కమిటీ యార్డుల్లో ప్రశ్నిస్తున్నారు. ఆముదాలకు గరిష్ఠ ధర రూ.5,616, మధ్యస్థ ధర రూ.5,569, కనిష్ఠ ధర రూ.5,350 మాత్రమే దక్కింది. మొక్కజొన్నలకు గరిష్ఠ ధర రూ.2,369, మధ్యస్థ ధర రూ.2,369, కనిష్ఠ ధర రూ.2,000 మాత్రమే దక్కింది.

వారం కింద కందులకు 7,500 గరిష్ఠ ధర అందగా.. శనివారం గరిష్ఠంగా రూ.7,166, మధ్యస్థ ధర రూ.7,009, కనిష్ఠ ధర రూ.4,196 దక్కింది. శనగలకు గరిష్ఠ ధర రూ.5,956, మధ్యస్థ ధర రూ.5,569, కనిష్ఠ ధర రూ.5,009 మాత్రమే అందడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉల్లిగడ్డలకు గరిష్ఠ ధర కేవలం రూ.2,459, మధ్యస్థ ధర రూ.2,269, కనిష్ఠ ధర రూ.787 దక్కింది. కేవలం అమ్మకానికి 798 క్వింటాళ్లు మాత్రమే వచ్చినా ధర పూర్తిగా పతనం కావడంపై రైతులు ఆక్రోశిస్తున్నారు. ఎండుమిరపకాయలకు గత సంవత్సరం క్వింటంపై గరిష్ఠంగా రూ.20వేలు దక్కితే.. ఈసారి కనీసం రూ.14వేలు చేతికంద డంపై రైతులు లబోదిబోమంటున్నారు. మధ్యస్థ ధర రూ.12,629, కనిష్ఠ ధర రూ.4,499 మాత్రమే దక్కింది. అమ్మకానికి తెచ్చిన పంట ఉత్పత్తులకు తక్కువ ధర ఇవ్వడమేగాక తూకాల విషయంలో అన్యాయం జరుగుతున్నా అధికారులు శ్రద్ధ తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌యార్డు అధికారులు, సెక్యూరిటీ గార్డులు కార్యాలయాల్లో పిచ్చాపాటితో కాలక్షేపం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ జెండా ఎగరని కార్యాలయాలు



జెండా ఎగరని సబ్ ట్రెజరీ కార్యాలయం



రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం



గృహ నిర్మాణ శాఖ కార్యాలయం



జాతీయ జెండా ఎగరని ఉపాధి కార్యాలయం

నందికొట్కూరు రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయలేదు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయం, గృహనిర్మాణ కార్యాలయం, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం, జాతీయ ఉపాధి హామీపథకం కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను నిర్వహించలేదు. ప్రతి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రభుత్వం ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

కర్నూలు క్రైం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుళ్ల దేహదారుఢ్య సామర్థ పరీక్షల బందోబస్తు విధుల్లో పోలీసు అధికారులు ఉన్న కారణంగా సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు విషయాన్ని గమనించి కార్యక్రమానికి రావద్దని ఆయన తెలిపారు.

కిడ్నీ ఇప్పిస్తానని రూ.3 లక్షలు వసూలు

- సోషల్ మీడియాలో వైరల్

కర్నూలు హాస్పిటల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ ఇప్పిస్తానని ఓ వ్యక్తి రూ.3 లక్షలు వసూలు చేశాడంటూ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కర్నూలు జీజీహెచ్‌లో 2022-24 బ్యాచ్‌కు చెందిన అనస్థీషియా టెక్నీషియన్ చేసే ఓ విద్యార్థి ఈ తతంగం నడిపినట్లు తెలుస్తోంది. రోగులకు మాయమాటలు చెప్పి రూ.3 లక్షలు వసూలు చేశాడని సమాచారం. మోసపోయామని తెలుసుకున్న బాధితులు డబ్బులు ఇవ్వాలని పది రోజులుగా అడుగుతున్నా పట్టించుకోవడం లేదని తెలిసింది. ఇదే విషయమై విద్యార్థి ఫొటోతో సహా ఉన్న ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తమకు సహాయం చేయాలని రోగులను రక్షించాలని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

చిన్న కోతతోనే గుండె ఆపరేషన్లు



జ్ఞాపిక అందున్న డా.సి.ప్రభాకర్ రెడ్డి

కర్నూలు హాస్పిటల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వైద్యుల నైపుణ్యంతో చిన్న కోత ద్వారా గుండె ఆపరేషన్లు చేయవచ్చని కర్నూలు జీజీహెచ్‌కు చెందిన సీనియర్ కార్డియోథోరాసిక్ సర్జన్ డా.సి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. విశాఖపట్నంలో ఈ నెల 25, 26 తేదీల్లో ఏపీ గుండె శస్త్ర చికిత్స నిపుణుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో సీటీ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చిన్న కోతతో గుండె ఆపరేషన్లు అన్న అంశంపై మాట్లాడారు. చిన్న కోత ఆపరేషన్లు చాలా ఖరీదన్న అపోహ చాలా మందిలో ఉందన్నారు. ఈ ఆపరేషన్లు చౌకగా చేయవచ్చని, ఉచితంగా ప్రభుత్వాసుపత్రిలో చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా నూతన వైద్యులకు ఎంఐసీఎస్ పద్ధతిలో సులభంగా ఆపరేషన్లు చేయడానికి కావాల్సిన మెలకువలను వివరించారు. కొంత నైపుణ్యం సంపాదిస్తే ఓపెన్ ఆపరేషన్ కంటే తక్కువ సమయంలో చేయవచ్చన్నారు. దీని వల్ల రోగికి ఎంతో మేలు జరుగుతుందని, రక్తం పోకుం డా, ఇన్‌ఫెక్షన్లు తక్కువగా ఉండటం, తొందరగా డిశ్చార్జ్ కావడం, రోగి త్వరగా కోలుకుని పనికి వెళ్లడం అన్న అంశాలు, అనుభవాలపై ఆయన వైద్యులతో చర్చించారు. కర్నూలు జీజీహెచ్‌లో డీవీఆర్ డబుల్ వాల్వు ఆపరేషన్లు, చిన్న కోత ఆపరేషన్లు చేస్తున్నారని చెప్పడంతో వైద్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

జూపాడుబంగ్లా, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగడంచ గ్రామానికి చెందిన కౌలురైతు మస్తాన్ అలియాస్ మనోహర్(42)చికిత్స పొందుతూ మృతి చెందాడు. రెండు ఎకరాలు సొంత పొలంతోపాటు నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పొగాకు, మినుము సాగు చేసేవాడు. పొగాకుకు ధర లేకపోవడంతోపాటు తెగుళ్లతో మినుము పంట దెబ్బతిని ఏడాదికే అప్పులు పెరిగిపోయాయి. సుమారు రూ.8 లక్షల వరకు అప్పులయ్యాయి. వీటిని తీర్చే మార్గం కనిపించక నెల 13వ తేదీ పొలం వద్దే పురుగుల మందు తాగాడు. ఇరుగు పొరుగు రైతులు గమనించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. డి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ దినేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందించారు.

మద్యం స్వాధీనం

కొత్తపల్లి జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివపురం గ్రామంలో అక్రమ మద్యం కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు. గ్రామంలో ముగ్గురు వ్యక్తుల నుంచి 63 మద్యం బాటిళ్ల అక్రమంగా కలిగి ఉండి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించి 63 మద్యం క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు వీరస్వామి, జగదీష్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



టీజీవీ కళాక్షేత్రంలో పోతుగడ్డ చిత్ర యూనిట్

ప్రేమకథా చిత్రం 'పోతుగడ్డ'

కర్నూలు కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): 24 సినిమా స్ట్రీట్ ప్రొడక్షన్‌లో నిర్మించిన ఫ్యాక్షన్ ప్రేమకథా చిత్రం పోతుగడ్డ అని చిత్ర యూనిట్ సభ్యులు అన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమాకు మాటల రచయితగా పరిచయమైన కవి కెంగార మోహన్ మాట్లాడుతూ పరువు గొప్పదా.. ప్రేమ గొప్పదా అన్న నేపథ్యంలో సినిమా సాగుతుందన్నారు. కళాకారులను కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య సత్కరించారు. దర్శకుడు రక్షవీరం మాట్లాడుతూ వైవిధ్యభరిత కథతో సినిమా తీశామన్నారు. ప్రేక్షక ఆదరణ పొందుతుందన్న నమ్మకం కలుగుతుందన్నారు. హీరో హీరోయిన్లు పృథ్వీ దండమూడి, విస్మయశ్రీలు మాట్లాడుతూ చిత్రం ఆదరించి ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికీ చిత్రం ట్రైలర్ సంచలనం సృష్టించిందన్నారు. తారాగణం అధుకలం నరేన్, శత్రు, ప్రశాంత్ కార్తీ, వెంకి లింగం పాల్గొన్నారు. ఈ సినిమా ఈ నెల 30న ఈటీవీ విన్ ఓటీటీలో విడుదల కానుందని అసోసియేట్ ఎడిటర్ అశ్వర్థరాం తెలిపారు .అనంతరం పోతుగడ్డ సినిమా బృందం టీజీవీ కళాక్షేత్రం విచ్చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి టీజీవీ కళాక్షేత్రంలో కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య సత్కరించారు. కళాక్షేత్రం చైర్మన్ టీజీ వెంకటేశ్ కళాకారులకు ఇస్తున్న ప్రోత్సాహకాలను సినిమా బృందం అభినందించింది.

యువకుడి ఆచూకీ లభ్యం



అపస్మారక స్థితిలో ఉన్న నిరంజన్

ఆత్మకూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రాంతంలో సంచలనం రేకెత్తించిన యువకుడి అదృశ్యం కథ సుఖాంతమైంది. చిన్నపాటి ఆధారాలతో పోలీసులు ఆ యువకుడిని గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలోని తిక్కయ్యస్వామి దర్గా సమీపంలో నివాసం ఉంటున్న ఆర్టీసీ డ్రైవర్ మహెబూబ్‌బాషా కుమారుడైన నిరంజన్ బెట్టింగ్ యాప్స్ జోలికెళ్లి రూ.13 లక్షల వరకు నష్టపోయాడు. చేసిన అప్పులను ఎలా చెల్లించాలో దిక్కుతోచగా ఈ నెల 24న సూసైడ్ లెటర్ రాసి ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. దీంతో ఆయువకుడి కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. ఆత్మకూరు అర్బన్ సీఐ రాము ఐదు బృందాలను ఏర్పాటు చేసి యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం నిరంజన్ భార్యకు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. నిరంజన్ నీరసించి అస్వస్థతకు గురయ్యాడని సమాచారం ఇచ్చి ఫోన్ పెట్టేశాడు. ఆ తర్వాత ఆ నంబర్ పని చేయకపోవడంతో యువకుడి కుటుంబీలు పోలీసులకు తెలిపారు. దీంతో అప్రమత్తమైన సీఐ రాము నిరంజన్ భార్యకు వచ్చిన ఫోన్ కాల్ లోకేషన్ గుర్తించగా విజయవాడ పరిసర ప్రాంతంలో ఉన్నట్లు తెలిసింది. దీంతో విజయవాడలోని రెండు పోలీసు కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తం చేసి వాటి పరిధిలోని పోలీసు స్టేషన్ల ద్వారా యువకుడి ఆచూకీ గురించి వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేశారు. సరిగ్గా గంట వ్యవధిలో మాచవరం కంట్రోల్ రూమ్ ద్వారా యువకుడి ఆచూకీ లభ్యమైంది. పోలీసులు చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే యువకుడు అపస్మారక స్థితికి చేరుకోగా ఏలూరు రోడ్డులోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. నిరంజన్ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు విజయవాడకు బయలుదేరారు. రెండు రోజులాటు ఉత్కంఠ రేపిన యువకుడి అదృశ్య ఘటన సుఖాంతంగా ముగియడం పట్ల నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు సీఐ రామును అభినందించారు.


జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, జడ్పీ సీఈఓ నాసరరెడ్డి, చైర్మన్ పాపిరెడ్డి, వినియోగదారుల కమిషన్ చైర్మన్ కరణం కిషోర్‌కుమార్, కాంగ్రెస్ కార్యాలయంలో.. ఓర్వకల్లులో..

ఘనంగా గణతంత్ర వేడుకలు

కర్నూలు న్యూసిటీ/ కర్నూలు కల్చరల్/కర్నూలు అగ్రికల్చర్/ కర్నూలు లీగల్/ కర్నూలు హాస్పిటల్/ కర్నూలు స్పోర్ట్స్/ కర్నూలు ఎడ్యుకేషన్/ కర్నూలు అర్బన్/కల్లూరు/ ఓర్వకల్లు/ కోడుమూరు /కోడుమూరు రూరల్/ గూడూరు/ సి.బెళగల్ జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు. జడ్పీ ఆవరణలోని విశ్వేశ్వరయ్య భవన్‌లో పంచాయతీరాజ్ ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈఈ ఎస్ఈ ఈ.మద్దన్న, డీఈఈలు పాల్గొన్నారు.

● నగర పాలక సంస్థ, బీఎస్ఎన్ఎల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు , జనరల్ మేనేజర్ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఎం.బాలునాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపకమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ కమిషనర్ సాంబశివ పాల్గొన్నారు.

● బీఆర్.అంబేడ్కర్ స్వచ్ఛభారత్ రచ్చబండ సేవాసమితి, కేవీపీఎస్, సీపీఎం, సీపీఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ అధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● నగరంలోని నారాయణ రావు వీధిలో స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత నారాయణరావు ఇంటిముందు ఆయన కుమారులు సండేల్ నారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● నగరంలోని టీజీవీ కళాక్షేత్రం ముందు జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు పత్తి ఓబులయ్య ఆవిష్కరించారు. కళాక్షేత్రం సభ్యులు, కళాకారులు క్రిష్టఫర్, రాజారత్నం, శ్రీనివాసరెడ్డి, ఈ.పాండురంగయ్య, రమణారెడ్డి, గాండ్ల లక్ష్మన్న పాల్గొన్నారు.

● లయన్స్ క్లబ్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో నగరంలోని వెంకట రమణ కాలనీలోగల కేఎస్ఆర్ స్కూల్ ఆవరణలో జాతీయ పతాకాన్ని లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. క్లబ్ కార్యదర్శి టి.గోపీనాథ్, సభ్యులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ మాజీ అధ్యక్షుడు కేసీ కల్కూర, కేజీ గంగాధరరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

● జిల్లా వినియోగదారుల కమిషన్‌లో చైర్మన్ కరణం కిషోర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషన్ సభ్యులు ఎన్.నారాయణరెడ్డి, నజీమా కౌసర్ పాల్గొన్నారు.

● రాష్ట్ర లోకాయుక్తలో, ప్రసూన న్యాయ కళాశాలలో ఉప లోకాయుక్త రిజిస్ట్రర్ రజని ప్రిన్సిపాల్ శివాజీరావు జెండాను ఆవిష్కరించారు.

● పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నేషనల్ లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది వై.జయరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి డీవీఆర్ సాయిగోపాల్ జెండా ఎగుర వేశారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఇన్‌చార్జి ఉపకులపతి షావలి జెండా ఎగుర వేశారు. రిజిస్ట్రార్ వి.లోక్‌నాథ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. రాయలసీమ యూనివర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ జెండా ఎగుర వేశారు. రిజిస్ట్రార్ బి.విజయకుమార్, ప్రిన్సిపాల్ ఎన్ నరసింహులు పాల్గొన్నారు.

● జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ పీ.మురళీ కృష్ణ జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు పాల్గొన్నారు.

● జగన్నాథగట్టుపై ఉన్న ఐఐఐటీడీఎంలో గణతంత్ర వేడుకల్లో రిటైర్డు జడ్జీ కాశీభట్ల శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రిజిస్ట్రార్ గురుమూర్తి పాల్గొన్నారు.

● బీ.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.నాగస్వామి నాయక్ జెండాను ఆవిష్కరించారు.

● కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీ.క్యాంపు, అమీన్ అబ్బాస్ నగర్, కొత్తపేట రైతు బజారుల్లో ఎస్టేట్ నాయకులు హరీష్, కళ్యాణమ్మ, జయమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయశాఖ జేడీ వరలక్ష్మి, పశుసంవర్థకశాఖ జేడీ శ్రీనివాస్, కర్నూలు ఏడీఏ శాలురెడ్డి జెండాను ఆవిష్కరించారు.

● కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్యఅతిథులుగా కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, రీజనల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ పృథ్వి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో శాంతికళ జాతీయ జెండాను ఎగురవేశారు.

● కల్లూరులోని బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు యాదవ్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి.

● రిటైర్డ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో అబ్బాస్‌నగర్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు.

● కల్లూరు తహసీల్దారు కార్యాలయంలో కె.ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయంలో జీఎన్ఎస్.రెడ్డి ఆధ్వర్యంలో రిపబ్లిక్‌డే వేడుకలు జరిగాయి. కల్లూరు మండలం బొల్లవరం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.శ్రీధర్‌బాబు అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి.

● ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విద్యాసాగర్ ఎంపీడీవో, పంచాయతీ, సీఎల్ఆర్ సెంటర్ కార్యాలయాల్లో ఎంపీడీవో శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సుధాకర్, ఓర్వకల్లు సీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ మంజుల, హుశేనాపురం సచివాలయంలో సర్పంచ్ చంద్రగోవర్ధనమ్మ, జెండాను ఆవిష్కరించారు.



ఎర్ర చొక్కాలతో కవాతు నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు


టీజీవీ కళాక్షేత్రంలో జెండాను ఆవిష్కరిస్తున్న పత్తి ఓబులయ్య, కళాకారులు


జాతీయ పతాకానికి వందనం చేస్తున్న రాయపాటి శ్రీనివాస్

● నగరంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ప్రాంగణాల్లో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జి.భూపతిరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెట్కూరు కార్యాలయంలో సీఈవో పీ.దీప్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ సైనికుల సంఘం కార్యాలయంలో జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. 21వ వార్డు కార్పొరేటర్ సి.సత్యనారాయణమ్మ, నేవి సైనిక్ ఆఫీసర్ రత్నరూట్ పాల్గొన్నారు.

● నెహ్రూ మెమోరియల్ పురపాలక సంస్థ పాఠశాలలో హెచ్‌ఎం ఎన్.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాముడు, పోలీసులు స్టేషన్‌లో సీఐ తబ్రేజ్, ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో సీఐ మంజుల, మండల వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయాధికారి రవిప్రకాష్ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోడుమూరు పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచు భాగ్యరత్న, ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు, కమిటీ చైర్మన్ షాకీర్, మాజీ సర్పంచు కేఈ రాంబాబు పాల్గొన్నారు.

● కోడుమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి, జాతీయ జెండాను ఎగురవేశారు.

● గూడూరు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో తహసీల్దార్ రామాంజ నేయులు ఎంపీడీవో శివనాగప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మయ్య జెండాను ఎగురవేశారు.

● సి.బెళగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్, ఆదర్శ, కస్తూర్బా గురుకుల పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

కర్నూలు న్యూసిటీ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఎం అధ్వర్యంలో నగరంలో ఎర్ర చొక్కాలతో కవాతు నిర్వహించారు. నాయకులు రాధాకృష్ణ, నారాయణ, రాముడు, అంజిబాబు, సి.గురుశేఖర్ పాల్గొన్నారు.

బాలయ్య అభిమానుల సంబరాలు

గూడూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కళా విభాగంలో పద్మ భూషణ్ అవార్డు ప్రకటించడంపై అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఆదివారం గూడూరులో బాలయ్య అభిమానులు కేక్ కట్ చేసి టపాసులు కాల్చారు. కొట్టపాశం రామాంజనేయులు, జేసీ భాస్కర్, నాగప్పయాదవ్, అక్కలదేవి గిడ్డయ్య, జగదీశ్వర్ రెడ్డి, మునెప్ప, తిమ్మోతి పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కర్నూలు న్యూసిటీ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సమస్యలపై సమరం..!

కల్లూరు అర్బన్ 29వ వార్డులోని పలు కాలనీల్లో సమస్యలు వేధిస్తున్నాయి. సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. పలు ప్రాంతాల్లో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో రాత్రుల్లో జనానికి ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలం వస్తే బురద రోడ్లపై కాలు తీసి కాలు వేయలేని దైన్యపరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఓట్ల కోసం హామీలు ఇవ్వడమే తప్పా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లే విధంగా ఆంధ్రజ్యోతి 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ నెల 28వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తోంది.

- ● కల్లూరు అర్బన్ 29వ వార్డులో వేధిస్తున్న సమస్యలు
- ● డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక అవస్థలు
- ● వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్న జనాలు
- ● మహ్మద్ కాలనీ సహా పలు చోట్ల వెలగని వీధి దీపాలు
- ● రేపు 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా'
- ● శారద స్కూల్‌లో చర్చా వేదిక
- ● హాజరు కానున్న ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు



కల్లూరు/కర్నూలు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని కల్లూరు అర్బన్ 29వ వార్డులో ఉద్యోగ నగర్, కృష్ణాప్రియనగర్, సొసైటీ కాలనీ, మహ్మద్ నగర్, వాసు నగర్, విజయ నగర్ కాలనీ, పార్థసారథి నగర్, సవారి తోట, సుంకన్న కాలనీ, లావణ్య నగర్.. ఇలా పలు కాలనీలు వెలిశాయి. పాతికేళ్ల క్రితం షరీన్ నగర్‌తోపాటు వివిధ ప్రాంతాలు ఉండే 29వ వార్డు హైదరాబాద్-బెంగళూరు వయా కర్నూలు జాతీయ రహదారి ఆనుకొని ఉంది. దీతో ఉద్యోగులు, వ్యాపారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పెద్దపెద్ద రైతులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు పది వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీల్లో రెండు వేలకుపైగా నివాసాలు ఉన్నాయి. ఎక్కువ స్థాతం ఉద్యోగులు, ప్రైవేటు ఎంప్లాయిస్, వ్యాపారులే ఉంటున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న 29వ వార్డులో సమస్యలు కూడా వెంటాడుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత 2014-19 మధ్యలో అప్పటి టీడీపీ ప్రభుత్వం దాదాపుగా రూ.12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించింది. విద్యుత్ సరఫరా స్తంభాలు ఏర్పాటు చేశారు. ఆనాటి ఎమ్మెల్యే గౌరు చరిత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఈ కాలనీ సమస్యలను అసెంబ్లీలోనూ ప్రస్తావించడమే కాకుండా నాటి సీఎం చంద్రబాడబు, మంత్రులు దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకు రావడంతో కృషి చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా మారాయి.

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా

కల్లూరు అర్బన్ 29వ వార్డు పరిధిలో ఉద్యోగ నగర్, కృష్ణాప్రియనగర్, సొసైటీ కాలనీ, మహ్మద్ నగర్, వాసు నగర్, విజయనగర్ కాలనీ, పార్థసారథి నగర్, సవారితోట, సుంకన్న కాలనీ, లావణ్య నగర్.. తదితర ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజలకు అండగా ఆంధ్రజ్యోతి 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా' అనే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మీ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి మీరే తీసుకెళ్లడానికి వీలుగా కార్యక్రమం చేపట్టింది. ఈ నెల 28న మీ ముంగిటకే వచ్చే ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబుతో పాటు వచ్చే అధికారులకు సమస్యలు చెప్పుకునే ఆకాశం కల్పిస్తోంది.

● చర్చా వేదిక ప్రాంతం	: శారద స్కూల్
● కాలనీ	: ఉద్యోగ నగర్
● హాజరయ్యే ముఖ్య అతిథులు	: పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కమిషనర్ రవీంద్రబాబు
● సమయం	: ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు

వెంటాడుతున్న సమస్యలు

● మహ్మద్‌నగర్, విజయనగర్ కాలనీ, వాసు నగర్, పార్థసారథి నగర్, సొసైటీ కాలనీ సహా ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు లేవు. ప్రజలు రాత్రుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే సుమారు 50-100 వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

● ఆయా కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. సీసీ రోడ్లు లేవు. వర్షాకాలంలో బురద గుంతలమయంగా రోడ్లు మారుతున్నాయి. ప్రజలు, వాహన దారులు పడుతున్న అవస్థలు ఎన్నో.

● ఆయా కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా వెంటాడుతోంది. పైపులైన్లు లేవు. బోరు నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. 25 లీటర్ల క్యాన్ నీటిని రూ.20 కొనుగోలు చేస్తున్నారు.

● డ్రైనేజీలు, కాల్వర్టులు లేకపోవడంతో రోడ్డు పక్క గుంతల్లో మురుగు నీరు చేరి రోగ కారకాలైన దోమలకు నిలయంగా మారాయి. చెట్లు పెరిగాయి. తక్షణం శుభ్రం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



కాలనీ సమస్యలపై దృష్టి సారించాలి



వాసునగర్, విజయనగర్ కాలనీ, మహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ లేవు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కర్నూలు నగర పాలక అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. అదిగో ఇదిగో అంటున్నారే తప్పా పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా విస్తరిస్తున్న ఈ కాలనీల్లో సమస్యలపై దృష్టి పెట్టాలి.

- జరగుల పుల్లయ్య చౌదరి, వాసునగర్


విజయనగర్ కాలనీ దుస్థితి

వీధి దీపాలు లేక అవస్థలు



మహ్మద్ నగర్ సహా వివిధ కాలనీల్లో వీధి దీపాలు లేవు. రాత్రి పూట ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సవారి తోటలో అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పడే అవస్థలు ఎన్నో. రూ.2-3 లక్షలతో పరిష్కారమయ్యే సమస్యపై కూడా అధికారులు స్పందిండచం లేదు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.

- ఎస్‌కే శ్రీనివాసరావు, టీడీపీ 29వ వార్డు ఇన్‌చార్జి

తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు



29వ వార్డులోని మహమ్మద్‌నగర్, వాసునగర్, విజయనగర్ కాలనీ సహా వివిధ ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు లేవు. బోరు నీటిపైనే ఆధార పడాల్సి వస్తోంది. తాగునీటిని ఆర్‌ఓ ప్లాంట్ల నుంచి వ్యాన్ రూ.20కు కొనుగోలు చేస్తున్నాం. డ్రైనేజీలు, రోడ్ల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ముఖ్యంగా వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు.

- రమేష్, మహమ్మద్‌నగర్

రోడ్డుపైనే మురుగు నీరు



మా కాలనీ ఏర్పడి పదేళ్ల అవుతోంది. రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించ లేదు. తాగునీటి సరఫరా లేదు. ఇళ్లలో వాడిని మురుగు నీరు రోడ్లపైనే నిలిచిపోతున్నాయి. దుర్గంధం వెదజల్లుతోంది. విద్యుత్ లో-ఓల్టేజీ సమస్య వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. గరుసు రోడ్డు వేయడంతో దుమ్ముతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

.- సూరన్న, విజయనగర్

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం



29వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా సొసైటీ కాలనీలో రోడ్లు వేయకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో సీసీ రోడ్లు వేయాల్సిన అవసరం ఉంది. వర్షాకాలం వస్తే రహదారులు అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.

- మహేంద్రారెడ్డి, సొసైటీ కాలనీ



మహ్మద్ నగర్‌లో వీధి దీపాలు లేని విద్యుత్ స్తంభాలు

ఘనంగా రిపబ్లిక్ డే

- ఆదోనిలో జెండాను ఎగురవేసిన సబ్ కలెక్టర్
- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు



జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


జెండాను ఎగురవేస్తున్న ఉమాపతి నాయుడు


పత్తికొండలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్


ఆదోని మున్సిపల్ పాఠశాలలో డీఎస్పీ..


కడితోట పాఠశాలలో ...


మద్దికెర ఫ్రెండ్స్ పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారులు


తుగ్గలి: జొన్నగిరి చెరువుకట్ట జెండా ఎగురవేస్తున్న నాయకులు


ఆదోని టౌన్: ఆవోపా ఆధ్వర్యంలో వేడుకలు


హొళగుంద తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఆదోని, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నియోజకర్గంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జెండాను ఆవిష్కరించారు. ఏవో వసుంధర, తహసీల్దార్ శివ రాముడు, డీటీ గుండాల నాయక్, కౌసర్ భాను, డీఐ ఆఫ్ సర్వే వేణు సూర్య, సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు ఉమాపతి నాయుడు జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీటీసీ రంగన్న, నీలకంఠప్ప, రంగస్వామి నాయుడు, శ్రీనివాస ఆచారి, బాలాజీ పాల్గొన్నారు.

ఆదోని అగ్రికల్చర్: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసి జెండా వందనం చేశారు. మార్కెట్ యార్డ్‌లో కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, డీఈ సుబ్బారెడ్డి మున్సిపల్ హైస్కూల్, తిరుమల నగర్ శంకరమఠంలో, అంబా భవాని ఆలయం వద్ద డీఎస్పీ హేమలత జెండా ఎగురవేశారు. మిల్టన్ పాఠశాలలో కరస్పాండెంట్ రమేష్‌బాబు, అక్షర శ్రీ పాఠశాలలో డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి, నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి అమరావతి పాఠశాలలో కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం మల్లికార్జున, కడితోట గ్రామ ఎంపీయూపీ పాఠశాలలో సురేంద్రబాపూజీ, ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సింహాద్రి, పెద్ద హరివాణం జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం ఇందిరాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆదోని టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణ, చైర్‌పర్సన్ వాల్మీకి శాంత, ఎంఈ ఇంతియాజ్ అలీ జెండాను ఆవిష్కరిచారు. ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే బీజేపీలో కార్యాలయంలో నాయకుడు విట్టా రమేష్ రాజ్యాంగం గురించి వివరించారు. అసెంబ్లీ కన్వీనర్ శ్రీ రాములు, కో కన్వీనర్ నాగరాజ్ గౌడ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అంజయ్ కుమార్, అదూరి విజయ్ కృష్ణ, వేణు గోపాల్, మహాదవ్ పాల్గొన్నారు. 35వ వార్డులో అమరావతి నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్ వెలాల్ల లలితమ్మ, హెచ్‌ఎం వెంకట సుబ్బా రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో శివ జ్యోతి, విజయ భాస్కర్, పరుదున్నిసా, వేణుమాధవ్, స్కూల్ కమిటీ చైర్మన్‌లు గీత, మధు, రియాజ్ అహమ్మద్, మధుసూదన్ శర్మ పాల్గొన్నారు. అలాగే శంకర్‌నగర్‌లో ఆవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఆవోపా అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ గుప్తా, రఘు, కోశాధికారి వెంకటేష్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ఈరన్న శెట్టి పాల్గొన్నారు.

పత్తికొండ: మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఇన్‌చార్జి న్యాయాధికారి శ్రీవల్లి జెండాను ఆవిష్కరించారు. కార్యాలయాల్లో ఆర్డీవో భరత్‌నాయక్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో డీఎల్‌డీవో అనూరాధ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ జయన్న, సబ్‌రిజిస్ట్రార్ మురళీసుందర్‌రావు, సబ్‌ట్రెజరీ, ఏడీఏ, ఏవో అలాగే టీడీపీ కార్యాయంలో నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, తిరుపాల్ జెండాను ఆవిష్కరించారు.

ఆదోని రూరల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ సచివాలయ, పంచాయతీ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, తహసీల్దార్ శివరాముడు, రూరల్ సీఐ నల్లప్ప, ఎస్.ఐలు నాగేంద్ర, రామాంజనేయులు, మహేష్ కుమార్, తదితరులు జెండావిష్కరించారు. .

దేవనకొండ: తహసీల్దార్ లోకేశ్వరయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఏవో నాగమ్మ, వ్యవసాయ కార్యాలయంలో ఏఈవో రంగన్న, పోలీసు స్టేషన్లో సీఐ వంశీనాథ్, ఏంఈవో తిమ్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

మద్దికెర: మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం, బురుజుల తదితర గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం తహసీల్దార్ హుశేన్‌సాహేబ్, ఎంఈవో రంగస్వామి, ఏవో కార్యలయంలో రవి, ఎస్ఐ విజయకుమార్ నాయక్, కార్యదర్శి శివకుమార్, జెండాను ఆవిష్కరించారు. ప్రైవేటు పాఠశాలలు ఫ్రెండ్స్ విద్యానికేతన్, శ్రీ విద్యాసాయి కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ అనిత యాదవ్, సర్పంచ్ బండారు సుహాసీని, మాజీ జడ్పీటీసీ పురుషోత్తం చైదరి, తదితరులు ఉన్నారు.

హాలహర్వి: మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ లక్ష్మీ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం, పోలీస్టేషన్, వ్యవసాయ, ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరించారు.

వెల్దుర్తి: తహసీల్దార్ చంద్రశేఖరవర్మ, ఎంపీడీవో సుహాసినమ్మ, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బాలచంద్రారెడ్డి, సీఐ మధుసూధనరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అశోక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో లక్ష్మీనాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

తుగ్గలి: రూరల్ సీఐ పులిశేఖర్‌డ్, కార్యాలయాల్లో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో విశ్వమోహన్, జొన్నగిరి సచివాలయంలో నారాయణస్వామి, చెరువు కట్టపై టీడీపీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తుగ్గలి, జొన్నగిరి ఎస్ఐలు క్రిష్ణమూర్తి, విజయశేఖర్, టీడీపీ నాయకులు ఓబులేసు, మిద్దె రవికుమార్ యాదవ్, లక్ష్మణస్వామి యాదవ్, వెంకటపతి, మాబాషా, చంద్ర, అంజి, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి: కార్యాలయాల్లో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో మోహన్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మల్లిఖార్జున జెండాను ఎగురవేశారు.

హొళగుంద: ఇన్‌చార్జి తహసీల్దార్ నిజాముద్దీన్, కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ చలువాది రంగమ్మ, ఈవోఆర్‌డీ చక్రవర్తి పాల్గొన్నారు.

ఆస్పరి: తహ సీల్దార్ శివశంకర్ నాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ మస్తాన్ వలి, ఎంపీడీవో ఎంపీడీవో గీతావాణి, ఆస్పరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం విజయ్ కుమారి జెండాను ఎగురు వేశారు.


ఆదోని రూరల్: జెండాను విష్కరిస్తున్న తహసీల్దార్



వెల్దుర్తిలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్


ఆస్పరి: జెండాను ఎగురవేస్తున్న హెచ్‌ఎం విజయ కుమారి



పత్తికొండ టీడీపీ కార్యాలయం వద్ద..

రజకులకు రుణాలు ఇవ్వాలి

మద్దికెర, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రజకులకు రుణాలు, పనిముట్లు ఇవ్వాలని ఆ సంఘం అధ్యక్షుడు చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం మాట్లాడుతూ మండలంలో రెండు వేలకు పైగా రజకులు ఉన్నారని, వైసీపీ హయాంలో ఒక్కరికి కూడా రుణాలు, పనిమిట్లు ఇవ్వలేదన్నారు. కులవృత్తిపై ఆధారపడ్డామని, కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నాయకులు శ్రీనివాసులు, రంగన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

లక్ష డప్పులకు తరలి రండి

ఆలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ హైదారాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి తరలి రావాలని మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలూరులో డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. పార్టీలకతీతంగా పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల సంబరాలు జరుపుకున్నారు. దాదా, సుధాకర్, మల్లి, గంగాధర్, మల్లయ్య, మహేష్, కిషోర్, బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

తుఫాన్, బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

దేవనకొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరంపల్లి బస్‌స్టేజీ వద్ద తుఫాన్, బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. నందవరానికి చెందిన శివప్ప, గోనెగండ్ల మండలం చిన్నమర్రివీడు గ్రామానికి చెందిన మరో వ్యక్తి గుత్తి చర్చిలో ప్రార్థనకు వెళ్లారు. అనంతరం తిరుగు ప్రయాణంలో గ్రామాలకు వస్తుండగా, కర్నూలు నుంచి దేవనకొండ వైపు వస్తున్న తుఫాన్ వాహనం వీరంపల్లి స్టేజీ వద్ద ఢీ కొట్టింది. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కర్నూలుకు తరలించారు.

చట్టాలను అతిక్రమిస్తే చర్యలు : సీఐ

తుగ్గలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం తుగ్గలి పోలీస్ స్టేషన్‌లో మాట్లా డుతూ నియోజక వర్గ ప్రజలంతా చట్టాలను గౌరవించాలని సూచిం చారు. గ్రామాల్లో అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలు చేపడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న సీఐ పులిశేఖర్

పేదల అభివృద్ధే సీఎం ధ్యేయం

తుగ్గలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పేదల అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయమని టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు, పంచాయతీ సలహాదారుడు వెంకటపతి తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, మైనార్టీ నాయకుడు మాబాషా అన్నారు. మండలంలోని చెన్నంపల్లిలో ఆదివారం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పేదలను నట్టేట ముంచిందన్నారు.

ఈరన్న కుటుంబానికి అండగా నిలుస్తాం

- హత్యకు కారకులైన వారిని వదిలిపెట్టం
- ఎంపీ బస్తిపాటి నాగరాజు


మృతుడి భార్యకు చెక్కు ఇస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

ఆలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న కుటుంబానికి అండగా ఉంటామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆదివారం కురువ ఈరన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. హత్యకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. చిన్న ఉద్యోగం కోసం హత్య చేయడం దారుణమన్నారు. దోషులకు శిక్షపడేలా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. హత్యను ప్రోత్సహించిన వారిని ఉపేక్షించబోమన్నారు. సీఎం చంద్రబాబు హత్యా రాజకీయాలను ప్రోత్సహించరన్నారు. మృతుడి భార్యకు అంగన్వాడీ ఉద్యోగం, పిల్లలకు విద్య అందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

రూ.50 వేల ఆర్థిక సహాయం

ఈరన్న భార్య నాగలక్ష్మికు ఎంపీ రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, కురువ జయరాం, చిట్టిబాబు, హనుమప్ప, సర్పంచులు నాగరాజు, సుధాకర్ మద్దిలేటి, కురువ దేవేంద్ర, రఘుబాబు, లింగన్న పాల్గొన్నారు.

బెలుగుండు ఆలయ అభివృద్ధికి కృషి : ఎంపీ

పట్టణంలోని బెలుగుండు ఆంజనేయ ఆలయ అభివృద్ధికి సహకారమందిస్తానని ఎంపీ అన్నారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ నిధులతో ఆలయ రూపురేఖలు మారుస్తామన్నారు. కమిటీ అధ్యక్షులు వైకుంఠం ఆనంద్ కుమార్ చౌదరి, సభ్యులు రఘు నంద రెడ్డి, శ్రీనివాసులు, శ్రీనివాస రెడ్డి, సూర్య నారాయణ, గౌడ్, మల్లికార్జున, కురువ జయరాం పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి

మద్దికెర జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదవాలని టీడీపీ యువ నాయకుడు దర్శి ప్రదీప్, విశ్రాంత డీఎస్పీ సుబ్బారావు కోరారు. ఆదివారం మండలంలోని బురుజుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్, పెన్సిల్స్ అందజేశారు. మ్మెల్యే శ్యాంబాబు సూచనల మేరకు విద్యార్థులకు సహకరిస్తామన్నారు. నాయకులు రంగస్వామి, ఎర్రిస్వామి, శ్రీనివాసులు, నాగభూషణం, కొత్తూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్మిక, రైతుల వ్యతిరేకి మోదీ

- రైతు సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య


పత్తికొండలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

పత్తికొండ టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ కార్మి, రైతుల వ్యతిరేకి అని సీపీఐ రైతు సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షుడు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పత్తికొండలో వామపక్ష, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు స్తంభాల కూడలిలో జరిగిన ధర్నా నిర్వహించారు. ఎన్నో పోరాటాలు, రక్తతర్పణంతో సాధించుకున్న కార్మిక, రైతుల హక్కులను కాలరాసేలా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కార్మిక, రైతుల హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. రాజాసాహెబ్, వెంకటేశ్వరరెడ్డి, సురేంద్ర కుమార్, సిద్దయ్యగౌడ్, కారన్న రంగన్న, నెట్టికంటయ్య, గోపాల్ పాల్గొన్నారు.

రైతుల రుణాలను మాఫీ చేయాలి

ఆదోని రూరల్: రైతుల రుణాలను మాఫీ చేయాలని ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దేశంలో ఎక్కడా కూడా రైతులకు గిట్టుబాటు ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట రుణాలను బేషరతుగా మాఫీ చేయాలని, నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మల్లికార్జున, గోపాల్, రామాంజనేయులు, అజయ్ బాబు, వెంకన్న, మల్లయ్య, హనుమంతు పాల్గొన్నారు.

అగ్రవర్ణాల రాజకీయాలకు బలి కావొద్దు

- కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప


మాట్లాడుతున్న దేవేంద్రప్ప

ఆలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అగ్ర వర్ణాల కుట్రలకు బీసీలు బలి కావొద్దని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. ఆదివారం అరికెర గ్రామంలో హత్యకు గురైన కురువ ఈరన్న కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్నారన్నారు. మూడుసార్లు బీసీలనే ఎమ్మెల్యేలుగా గెలిపించారని, అగ్రవర్ణాల నాయ కులు తమ స్వలాభం కోసం బీసీలను పావు లుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యపై వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేయడం సరి కాదన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం బీసీలను ప్రోత్సహించి, పదవులు ఇచ్చారన్నారు. ఈరన్న కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

గణతంత్ర వేడుకలు

ఆలూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ సివిల్ న్యాయాధికారి హేమ జెండాను ఎగురవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో డీటీ విజయ్ కుమార్, ఎస్టీవో శ్రీనివాసులు, సీఐ వెంకట చలపతి, ఎస్సై దిలీప్ కుమార్, ఎంఈవోలు కోమల దేవి, చిరంజీవి రెడ్డి, పంచాయతీలో ఈవో ప్రభాకర్ రావ్, పాత బస్టాండ్‌లో మాజీ సైనికులు శివప్రసాద్, రంగస్వామి, ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు స్వరూప్ కుమార్, రాజేష్, సురేష్, గోపాల్, జెండాను ఎగురవేశారు.


ఆలూరులో జెండా ఎగురవేస్తున్న న్యాయాధికారి

తప్పిపోయిన బాలిక

- టీడీపీ నాయకుల సాయంతో చివరికి పిన్ని వద్దకు..

పత్తికొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ తన అక్క కూతురిని తీసుకెళ్లి అనంతరం ఆ బాలికను మరచిపోయి బంధువుల ఇంటికి వెళ్లింది. బాలికను గమనించిన స్థానికులు పోలీసులకు అప్పగించా, చిరవకు పోలీసుల సాయంతో పిన్నివద్దకు చేరింది. వివరాలు.. ఆదోని శుక్రవారపేటకు చెందిన రాము, పవిత్ర మూడేళ కూతురు శాన్విక, ఆదివారం పవిత్ర చెల్లెలు సరస్వతి పందికోన గ్రామంలోని బంధువుల ఇంటికి వెళుతూ శాన్వికను వెంట తీసుకెల్లింది. అనంతరం గ్రామంలో బాలిక ఆడుకుంటుండగా, బంధువులతో మాట్లాడుతూ బాలికను మరచి బంధువుల ఇంటికి వెళ్లింది. పిన్ని తనకు కనిపించకపోవడంతో బాలిక ఏడుస్తూ రోడ్డుపైకి వచ్చింది. గమనించిన టీడీపీ నాయకులు కడవల సుధాకర్, చెన్నం నాయుడు వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా బాలిక ఏడుస్తూ వివరాలు చ్పెలేకపోయింది. మైకులో బాలిక తప్పిపో యిన విషయాన్ని ప్రకటించినా ఎవరూ రాకపోవడతో పత్తికొండ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జయన్నకు బాలికను అప్పగించారు. బాలిక గుర్తుకు వచ్చి సరస్వతి తిరిగి చర్చిదగ్గర వెతకగా కనిపించ లేదు. చివరకు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించిన విషయం తెలిసి, సీఐ జయన్న వద్దకు రావడంతో ఆమెకు శాన్వికను అప్పగించారు.


బాలికను అప్పగిస్తున్న సీఐ, నాయకులు

టీడీపీ నాయకుల సంబరాలు



గోనెగండ్లలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

గోనెగండ్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు కేంద్రప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు రావడంపై టీడీపీ నాయకులు ఆదివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని బాణకాల్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామాంజినేయులు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, నూరహమ్మద్, రంగస్వామి నాయుడు, బాబునాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కోసిగి: సినీనటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడంపై కోసిగి టీడీపీ నాయకుడు చింతలగేని నర్సారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇటు రాజకీయాల్లోనూ, ఇటు సినీ పరిశ్రమలోనూ, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు దగ్గరవడం కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు దక్కిందన్నారు.

మఠం అన్నదానానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి న్యూఢిల్లీకి చెందిన కార్తిక్ అనేభక్తుడు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్ తెలిపారు. ఆదివారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని అన్నదానంకు విరాళం ఇచ్చినట్లు తెలిపారు. విరాళం ఇచ్చిన దాతల కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనంతపురాణిక్, శ్రీపాద ఆచార్, గిరిధర్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో మోసపోవద్దు

మంత్రాలయం జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పేరు మీదుగా ఆన్‌లైన్‌లో రూమ్స్, సేవ బుకింగ్ చేస్తామని కొంత మంది సైబర్ నేరస్థులు వసూళ్లు చేస్తున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దని మఠం మేనేజర్‌లు వెంకటేశ్ జోషి, సురేష్ కోనాపూర్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెండు నెలలుగా బెంగుళూరు, తదితర పట్టణాల్లో ఇలాంటి నేరాలు తమ దృష్టికి వచ్చాయని, పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆదేశాల మేరకు బెంగుళూరు సిటీలో ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రాఘవేంద్రస్వామికి సమర్పించే కానుకలు, రూమ్స్, సేవలు, మఠానికి సంబంధించి అఫీషియల్ వెబ్‌సైట్‌కు మాత్రమే బుక్ చేసుకోవాలని, ఇతరత్రా సైబర్ నేరాల ఉచ్చులో పడి మోసపోవద్దని, ఇలాంటి వాటిపై నిఘా ఉంచి మోసానికి గురైన వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

కమనీయం.. వీరభద్రస్వామి కల్యాణం



తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

గోనెగండ్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్లలోని వీరభద్రస్వామి దేవాలయంలో ఆదివారం వీరభద్రస్వామి, భద్రకాళీ దేవి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవారికి వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి కళ్యాణం జరిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వామపక్షాల ఆందోళన



ర్యాలీలో పాల్గొన్న ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్,జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వామ పక్షాలు డిమాండ్ చేశాయి. ఆదివారం పట్టణంలో సోమప్ప సర్కిల్ వివిధ సమయాల్లో రైతు,కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ, ఏఐకేఎస్ నాయకులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్ బాలరాజు, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి యోసేపు, సీపీఎం పట్టణ కార్యదర్శి రాముడు, వామ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు ఉత్తమ ప్రతిభా అవార్డు

నందవరం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నందవరంలో పని చేసిన బీఎల్‌వోలు ముగతి శేఖర్, ముగతి రాఘవేంద్రలకు ఉత్తమ ప్రతిభా అవార్డులను తహసీల్దారు శ్రీనివాసులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. బీఎల్‌వోలు నందవరం మండలంకు అవార్డులు తేవడం తమకు గర్వకారణం అన్నారు. ఇలాగే తమ సేవలు మరింతగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో డీటీలు మహేష్, శశిశేఖర్ రావు, మండల సర్వేయర్ అక్బర్‌బాష, ఆర్ఐ సుబ్బారెడ్డి, విఆర్వోలు చిన్నకొండన్న, రవికుమార్‌గౌడు, రామేశ్వరమ్మ, చక్రవర్తి గౌడు, తిమ్మప్ప, సర్వేయర్ మల్లికార్జునగౌడు వారికి అభినందనలు తెలిపారు.

మందకృష్ణ మాదిగకు అవార్డుపై హర్షం

పెద్దకడుబూరు , జనవరి 26(ఆంధ్రజ్యోతి): దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ చిన్నపిల్లల గుండె ఆపరేషన్ కోసం చేసిన ఉద్యమం, వికలాంగుల పెన్షన్ల పెంపు ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ, వితంతువుల పెన్షన్ల పెంపు ఉద్యమంతో పాటు ఎస్సీ, ఎస్టీ చట్టాల కోసం చేసిన పోరాటాలకు గాను అవార్డు రావడం అభినందనీయమన్నారు.

వేద పాఠశాల విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేద పాఠశాల విద్యార్థులను ఆదుకోవాలని ఫోరంఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీమఠం బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు డ్రైవర్ కుటుంబానికి కూడా న్యాయం చేయాలన్నారు.



ఎమ్మిగనూరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి పి.హేమ, కోసిగిలో.. కౌతాళంలో విద్యార్థుల ప్రదర్శన, గోనెగండ్లలో..

ఘనంగా గణతంత్ర వేడుకలు

కోసిగి జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కోసిగితో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతోపాటు పాఠశాలలు, కళాశాలల్లో ఆదివారం ఘనంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ రుద్రగౌడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సీఐ భార్గవ్ రెడ్డి, సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ మంజునాథ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చంద్రమోహన్, మేజర్ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కుమారి అయ్యమ్మ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే చౌడేశ్వరి పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. వేడుకల్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, వెంకటేశ్, నాడిగేని అయ్యన్న, నాడిగేని చిన్న తాయన్న, వక్రాని వెంకటేశ్, మాణిక్యరాజు, ఖలీల్ అహ్మద్, గౌస్, ఖలందర్, తదితరులున్నారు.

కౌతాళం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజినీకాంత్‌రెడ్డి, ఎంపీడీ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్బరాజు, పోలీస్ స్టేషన్‌లో సీఐ అశోక్ కుమార్, కౌతాళం జడ్పీహెచ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానియేల్ జాతీయ జెండాను ఎగరవేశారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక నృత్యాలు బాగా ఆకట్టుకున్నాయి.

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరు పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కోర్టులో జూనియర్ సివిల్ న్యాయాధికారి పి.హేమ జాతీయ జెండాను ఎగురవేశారు. మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగిరెడ్డి, చైర్మన్ రఘు, ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు, ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ సుధా అయ్యంగార్ జాతీయ జెండాను ఎగుర వేశారు అనంతరం పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో, దేశ భక్తి పాటలకు డ్యాన్సులు వేసి అలరించారు.

గోనెగండ్ల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ నసూరుద్దీన్ జెండాను ఎగుర వేశారు. తహసీల్దారు కార్యాలయం దగ్గర తహసీల్దారు కుమారస్వామి, పోలీస్‌స్టేషన్ దగ్గర సీఐ గంగాధర్, ఎంఈవో కార్యాలయం దగ్గర ఎంఈవో రామాంజినేయులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్, తాటికొండ వెంకటేశ్వర్లు, బైలుప్పల వెంకటేశ్వర్లు, సుబాన్, మలాంగ్, అనిల్‌కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నందవరం: నందవరంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్థారు కార్యాలయంలో తహసీల్థారు శ్రీనివాసులు, పోలిస్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రఘునాథ్, సుదర్శన్‌రెడ్డి, పశువైద్యాశాలలో డాక్టర్ బన్నిహేమంత్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవో కృష్ణమూర్తి, డీటీ మహేష్, ఈవోపిఆర్డి సందిప్, ఎపీవో శ్రీనివాసులు, ఎపీయం రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ రామన్నగౌడు, షాదిక్, శివ, నజీర్, దానీయేలు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: మండలంలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ శ్రీనాథ్, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, మోడల్ స్కూల్‌లో టీడీపీ రైతుసంఘం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. తహసీల్దార్ శేషఫణి, ఎంపీపీ కేశన్న, రూరల్ పోలీస్ స్టేషన్ ముందు సీఐ బీవీ మధుసూదన్‌రావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయం ముందు విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి, గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఉత్తమ అవార్డును ఎస్ఐ కె.శ్రీనివాసులు అందుకున్నారు. ఎస్ఐను మండలంలోని ప్రజలు, నాయకులు అభినందించారు.

మంత్రాలయం: మంత్రాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మాధవరంలో టీడీపీ నియోజకవర్గ నాయకులు రామకృష్ణారెడ్డి, మంత్రాలయంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.



నందవరంలో..



పెద్దకడుబూరులో..



బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థుల ప్రదర్శన



మంత్రాలయంలో బహుమతులు ప్రదానం చేస్తున్న టీడీపీ నాయకులు

మంత్రాలయంలో పోటెత్తిన భక్తులు

● ప్రసాదం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు
● ట్రాఫిక్ అస్తవ్యస్తం

మంత్రాలయం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. రిపబ్లిక్ డే, ఆదివారం సెలవు దినం కావటంతో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగాణం భక్తులతో కిక్కిరిసింది. పట్టణం భక్తులతో కోలాహాలంగా మారింది. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్‌లు, పరిమళప్రసాదం వద్ద భక్తుల సందడిగా మారింది. రాఘవేంద్ర సర్కిల్ నుంచి నాల్గు ప్రధాన రహదారులు కి.మీ.మేర వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది.

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు: రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణ రథంపై విహరించారు. ఆదివారం పుష్యమాసం ద్వాదశి శుభదినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనానికి క్షీరాభిషేకం, విశేష పంచామృతాభిషేకం, తులసి అర్చన చేసి వెండి, బంగారు, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. పూర్ణబోధ పూజ మందిరంలో పీఠాధిపతి స్వహస్తాలతో మూలరాములకు, జయరాములు, దిగ్విజయరాములకు కనకాభిషేకం చేశారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించారు. భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్రస్వామికి విశేష పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



మఠం ప్రాగంణంలో రద్దీగా ఉన్న భక్తులు

రాఘవేంద్రుని సన్నిధిలో సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్



శ్రీమఠంలో సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్

మంత్రాలయం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ప్రముఖ సినీ దర్శకులు ఎస్ ఎస్ రాజమౌళి తండ్రి సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆదివారం రాత్రి రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. సాధారణ భక్తుడిలాగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఆయన వెంట అసిస్టెంట్ మేనేజరు ఐపీ నరసింహ మూర్తి, సూపరింటెండెంట్ అనంతపురాణిక్, ప్రకాశ్ ఆచార్, పవన్‌ఆచార్, వ్యాసరాజార్, సీపీ స్వామి, నరసింహ దేశాయ్, రవికులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

'రైతు చట్టాలను రద్దు చేయాలి'

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రైతుల మెడకు ఉరితాడులా మారిన చట్టాలను రద్దు చేయాలని ఏఐకేఎస్, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు నాగేంద్రయ్య, పంపన్నగౌడు, వీరేష్, తిమ్మగురుడు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆయా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలు, నల్లసాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమవుతుందని ఈ చట్టాలు అమలు అయితే రైతుల మెడకు ఉరితాళ్లు తప్పవన్నారు. కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే ఉపసంహ రించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, కేసీ జబ్బార్, దాదావలి, సమీఉల్లా, ఇస్మాయిల్, మాలిక్, రాము, విజయేంద్ర, రాజీవ్, ఖాజా, సుంకన్న, ఈరన్న, కృష్ణ, దస్తగిరి పాల్గొన్నారు.

హంద్రీనదిలో ముళ్లపొదలు

తొలగించాలని గ్రామస్థుల వేడుకోలు

గోనెగండ్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేముగోడు, తిప్పనూరు, లింగందిన్నె, హెచ్ కైరవాడి పుట్టపాశం గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిని ముళ్ల పొదలు కమ్మేశాయి. హంద్రీనదిలోకి అడుగుపెట్టాలంటే ఇబ్బందిగా మారిందని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు వాపోతున్నారు. పెరిగిన ముళ్ల పొదల కారణంగా హంద్రీలోని భూగర్భజలాలను సైతం అడుగంటే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. హంద్రీలోని నీటి పథకాల కోసం ఏర్పాటు చేసిన బోర్ల దగ్గరకు వెళ్లేందుకు వీలు లేకుండా పొదలు పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలు కురిసినా హంద్రీ నదికి నీరు విడుదల అయితే పొలాలు కోతకు గురవుతున్నాయన్నారు. అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకం కింద ముళ్ల పొదలను తొలగించాలని కోరారు.



తిప్పనూరు దగ్గర ఉన్న హంద్రీలో పెరిగిన ముళ్ల పొదలు

మార్చి 1 నుంచి రాఘవేంద్ర గురు వైభవోత్సవాలు

మంత్రాలయం, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి గురు వైభవోత్సవాలు మార్చి 1 నుంచి 6 వరకు వైభవంగా జరగనున్నాయి. ఆదివారం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహ మూర్తి, ఈఈ సురేష్ కోణాపూర్, ఏఈ బద్రినాథ్‌లు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రముఖులకు గురు వైభవోత్సవ 2025 అవార్డులను పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ప్రధానం చేయనున్నారు.

కమ్మేస్తున్న ధూళి

● ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు



ప్రధాన రోడ్డుపై దుమ్మూ ధూళితో మూసుకుపోయిన రోడ్డు

కోసిగి జనవరి 26, (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని వాల్మీకి సర్కిల్ నుంచి రంగప్పగట్టు వరకు ప్రధాన రోడ్డుపై మట్టి ఎక్కువగా ఉండటంతో భారీ వాహనాలు వెళ్లిన సమయంలో దుమ్మూ ధూళితో వ్యాపారులు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్లిన వెంటనే దుమ్ముతో రోడ్డు కమ్మేస్తుంది. దాంతో వెనుక వచ్చే వాహనదారులు, పక్కనే ఉన్న వ్యాపారులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రమాదకరంగా గంజహళ్లి రహదారి



గంజహళ్లి రహదారిపై పడిన గుంతలు

గోనెగండ్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం, అయ్యకొండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రి పూట ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే రహదారికి ఇరువైపులా మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై చేరి నిలుస్తుంది. దీంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. పంచాయతీ అధికారులు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, ఆర్అండ్‌బీ అధికారులు గుంతలను పూడిపించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

మంత్రాలయం జనవరి 26(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో క్రికెట్ టోర్నమెంటు పోటీలో విజయం సాధించిన జట్లకు ట్రోఫీలను సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఆర్గనైజర్ బాలరాజు అందజేశారు. వారం రోజుల నుంచి సంక్రాంతి రాంపురం జాతర ఉత్సవాల సందర్భంగా రాంపురం రెడ్డి సోదరులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి, ప్రదీప్ రెడ్డి ధరణీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. మొదటి విజేతగా మట్టమర్రి ఎన్‌సీసీ టీం జట్టుకు రూ.30వేలు నగదు, ట్రోఫీ, ద్వితీయ బహుమతిగా మంత్రాలయం సుశమీంద్ర జట్టు-11కు ట్రోఫీలను అందజేశారు. క్రీడలను విజయవంతం చేసిన వారిని సన్మానించారు.